



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022




## కౌలు రైతు కుటుంబాల కన్నీళ్లు తుడిచి... రూ.లక్ష ఆర్థిక సాయం...



* అనంతపురం జిల్లాలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర
* 30 కుటుంబాలకు ఆర్థిక సాయం


సాగు నష్టాలతో అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. వారి కన్నీళ్లు తుడిచి బిడ్డల చదువులకు పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంగళవారం కౌలు రైతు భరోసా యాత్రకు అనంతపురం జిల్లాలో శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గం.కు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి కొత్త చెరువు గ్రామానికి వెళ్లారు. ఆ గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు శ్రీ సాకే రామకృష్ణ గారి కుటుంబ సభ్యులను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. పార్టీ తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఆయన భార్య శ్రీమతి సాకే సుజాతకు అందజేశారు. ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తన భర్త చనిపోయిన తరువాత తమ కుటుంబాన్ని ఎవరూ పట్టించుకోలేదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని శ్రీమతి సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరఫున అన్ని రకాలుగా కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు భరోసా ఇచ్చారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గ కేంద్రం శివనగర్ ప్రాంతానికి చెందిన కౌలు రైతు శ్రీ అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల బలవన్మరణానికి పాల్పడ్డారు. జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ధర్మవరంలో శ్రీ రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. శ్రీ రాజశేఖర్ రెడ్డి మరణానికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ తరఫున ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని చెక్ రూపంలో ఆయన భార్య శ్రీమతి చంద్రకళకు అందజేశారు. శ్రీ రాజశేఖర్ రెడ్డికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి విద్య బాధ్యతలను కూడా జనసేన పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు.

* ఇప్పుడు మా ఖాతాల్లో సాయం డబ్బులు వేస్తామని ఫోన్లు చేస్తున్నారు


ధర్మవరం నియోజవర్గం గొట్లూరులో మైనార్టీ వర్గానికి చెందిన కౌలు రైతు శ్రీ నిట్టూరు బాబు కుటుంబాన్ని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. శ్రీ బాబు వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీ బాబు మరణం తరువాత తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు జనసేన పార్టీ తరఫున రూ. లక్ష ఆర్థిక సాయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆయన భార్య శ్రీమతి మల్లికకు అందజేశారు. ఈ సందర్భంగా కుమార్తెలు ఇద్దరిని పలకరించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారి చదువుల గురించి ఆరా తీశారు. ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో వారి చదువులకు ఎటువంటి ఆంటకం ఏర్పడకుండా జనసేన పార్టీ బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. బత్తలపల్లి గ్రామానికి చెందిన శ్రీ కలుగురి రామకృష్ణ సాగు నష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీ కలుగురి రామకృష్ణ కుటుంబాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. పార్టీ తరఫున రూ. లక్ష రూపాయల ఆరిక సాయాన్ని ఆయన భార్య శ్రీమతి నాగలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ కుమారుడు శ్రీ మహేష్ మాట్లాడుతూ "12 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాళ్లం. పంటనష్టం, చేసిన అప్పులు తీర్చలేక మా నాన్న గారు అన్నంలో పురుగుల మందు కలుపుకొని తిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మా తండ్రి చనిపోయి ఏడాదిన్నర అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క అధికారి కూడా మా ఇంటికి రాలేదు. కానీ మీరు వస్తున్నారని తెలియగానే మా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేశారని ఫోన్ చేసి మరీ చెబుతున్నార"ని చెప్పారు. అనంతపురం రూరల్ మండలం, పూలకుంటకు చెందిన కౌలు రైతు శ్రీ మాలింతం చిన్నగంగయ్య కుటుంబ సభ్యులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. అతని భార్య శ్రీమతి అరుణమ్మకు జనసేన పార్టీ తరఫున రూ. లక్ష ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ చిన్నగంగయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పేరు పేరునా పలుకరించి ఓదార్చారు. మరో 26 కౌలు రైతు కుటుంబాలకు మన్నీల గ్రామంలో గ్రామ సభలో రూ.లక్ష చొప్పున చెక్కులు అందచేశారు.

* జనసేనానికి అడుగడుగునా జననీరాజనం

ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు పార్టీ తరఫున రూ. లక్ష సాయం అందించి, భరోసా కల్పించేందుకు అనంతపురం జిల్లాకు వచ్చిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రజలు, పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమం కోసం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ జిల్లా నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి బసంపల్లి గ్రామంలో ఆడపడుచులు ప్రధాన రహదారి మీదకు వచ్చి హారతులు పట్టి, పూల వర్షం కురిపించారు. నిమ్మలకుంట గ్రామం మొత్తం రోడ్డు మీదకు వచ్చి తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. ఆహ్వానం పలికేందుకు రోడ్డు మీదకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. కొత్తచెరువు, ధర్మవరంలలో వేల సంఖ్యలో ప్రజలు జయజయ ధ్వనాలు పలికారు. గొట్లూరులో కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి స్థానిక పార్టీ శ్రేణులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. దారి పొడుగునా యువత శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాహన శ్రేణిని అడ్డుకుని సమస్యలు వివరించేందుకు పోటీ పడ్డారు. ప్రతి ఒక్కరు విద్యుత్ కోతల వెతల్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. గొట్లూరు నుంచి పూలకుంట వరకు మార్గం మొత్తం రహదారికి ఇరువైపులా భారులు తీరి జనసేన నినాదాలతో హోరెత్తించారు. ఇటుకలపల్లి జంక్షన్ నుంచి పూలకుంట వరకు ప్రతి ఇంటి నుంచి ప్రజలకు బయటకు వచ్చి ఆయనకు హారతులు ఇచ్చేందుకు పోటీ పడ్డారు. పర్యటన ఆద్యంతం పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పీఏసీ సభ్యులు శ్రీ కె. నాగబాబు గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు శ్రీ టి.సి. వరుణ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పార్టీ నేతలు శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ జయరామిరెడ్డి, శ్రీ రాందాస్ చౌదరి, శ్రీ పెండ్యాల హరి, శ్రీ భవాని రవికుమార్ తదితరులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంట ఉన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 13 ఏప్రిల్ 2022




# కౌలు రైతు కన్నీరు తుడవలేని అధికారం ఎందుకు?

శతఘ్ని న్యూస్: కష్టాల్లో ఉన్న వ్యక్తుల కన్నీరు తుడవలేనప్పుడు అధికారం ఉన్నా, వేల కోట్లు ఆస్తులు ఉన్నా ఏం ప్రయోజనమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతు కన్నీరు పెడుతుంటే ఎక్కడో ఏసీ భవనాల్లో కూర్చొని బతకలేనని అన్నారు.



రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులకు అండగా జనసేన పోరాటం చేస్తుందని, ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు రూ. 7 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం దగ్గర ముక్కుపిండి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా అనంతపురం రూరల్ మండలంలోని మన్నీల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఆత్మహత్యలకు పాల్పడిన 30 మంది కౌలు రైతు కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. రైతుల ఆత్మహత్యలకు గల కారణాలు, కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాజకీయ లబ్ది కోసం ఈ యాత్ర చేపట్టలేదు. విత్తు నాటడం దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు రైతు కష్టం తెలిసినవాడిని కాబట్టే ఈ యాత్ర చేపట్టాను. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ప్రభుత్వం నుంచి ఆదరణ లేక కౌలు రైతులు చాలా నష్టపోయారు. సాగు కోసం చేసిన అప్పులు సంవత్సరాల తరబడి పేరుకుపోయి నిరాశ, నిస్పృహలకు లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా ఉదయం నుంచి ఐదు ప్రాంతాల్లో పర్యటించి ఆత్మహత్యకు పాల్పడ్డ ఐదు రైతు కుటుంబాలను పరామర్శించాను. వారు పడుతున్న బాధలు వింటుంటే కడుపు తరుక్కుపోయింది.

### * చుక్క కన్నీరు తుడవగలిగితే చాలు



పోరాట యాత్ర సమయంలో, నివర్ తుపాన్ సంభవించినప్పుడు, మండపేట పర్యటనలో కౌలు రైతు కష్టాలను దగ్గరుండి చూశాను. వీరికి అండగా నిలబడాలని ఆనాడే అనుకున్నాను. వేల కోట్లు డబ్బులున్నవాడిని కాదు. మీ అందరి అభిమానంతో సినిమాల్లో నటిస్తే కాస్త డబ్బులు వస్తాయి. ఆ డబ్బు నా పిల్లలు, వారి పిల్లల కోసం దాచేయాలనే ఆశ లేదు. అణగారిన వర్గాలకు మనం ఇచ్చే విలువ పట్ల ఈ సమాజం క్యారెక్టర్ ఆధారపడి ఉంటుంది. ఈ రోజు మొదటి విడతగా 30 మంది కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి పార్టీ తరఫున రూ. లక్ష రూపాయల ఆర్థికసాయం అందించాం. ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో కాపు, బలిజ, రెడ్డి, బోయ, మైనార్టీ ఇలా అన్ని కులాలు, మతాల వారు ఉన్నారు. అన్నం తినేటప్పుడు ఏ కులం వాడు పండించాడని చూడం. వడ్డించే చేయిది ఏ మతం అని చూడం. అలాంటిది పండించే రైతులను కులం పేరుతో వైసీపీ పార్టీ విడగొట్టింది. రైతులకు కులాలు అంటగట్టింది. నేను మాటల మనిషిని కాదు. అలాగని అద్భుతాలు చేస్తానని చెప్పను. కౌలు రైతు కుటుంబ సభ్యుల కళ్ల నుంచి కారే కన్నీటి చుక్కను తుడవగలిగితే చాలు. కచ్చితంగా చెబుతున్నాను జనసేన పార్టీ అధికారంలోకి వస్తే కన్నీరు తుడిచే ప్రభుత్వం అవుతుంది.



### * కౌలు రైతు బిడ్డల భవిష్యత్తు కోసం సంక్షేమ నిధి

ఉదయం గొట్లూరులో మైనార్టీ వర్గానికి చెందిన శ్రీ నిట్టూరు బాబు అనే కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించడానికి ఆయన ఇంటికి వెళ్లాను. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చదువుకోవాలనే ఆశ ఉన్నా ఆర్థిక స్థోమత సహకరించక చదువు మధ్యలోనే ఆపేసి చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. ఇద్దరు ఆడపిల్లల్లో హాలీమా ఎస్.ఐ. అవ్వాలని ఉందని అంటే కోచింగ్ ఇప్పిస్తానని మాట ఇచ్చాను. హసీనా కూడా పైచదువులు చదువుతానంటే అండగా ఉంటానని చెప్పాను. ఆ ఒక్క కుటుంబానికే కాదు రాష్ట్రంలో చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున అండగా ఉంటాం. వారి బిడ్డలకు బంగారు భవిష్యత్తు అందేలా చూస్తాం. రూ.లక్ష ఇచ్చి చేయి దులుపేసుకోం. ప్రతి కౌలు రైతు బిడ్డల భవిష్యత్తు తీసుకుంటాం. ఇందుకోసం ప్రతి జిల్లాకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం. ప్రతి జిల్లాలో బిడ్డల చదువులకు అయ్యే ఖర్చులో సగభాగం నేను భరిస్తాను. మిగిలిన సగం జిల్లా నాయకులు ఇస్తారు.

### * సీబీఐ దత్తత తీసుకొనే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



మనం కౌలు రైతుల సమస్యల గురించి మాట్లాడితే వైసీపీ అగ్ర నాయకత్వం వ్యక్తిగతంగా దూషిస్తోంది. మనం సత్యం మాట్లాడతాం. కాబట్టి మనం మాట్లాడే మాటలు వాళ్లకు సూటిగా తగలడంతో ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు. వాళ్లందరికీ ఒకటే చెబుతున్నాను. నన్ను సీబీఎన్ దత్తపుత్రుడు అంటే మిమ్మల్ని సీబీఐ దత్తపుత్రుడు అంటాను. వైసీపీలో కీలకమైన నాయకులను ప్రేమగా దత్తత తీసుకోవడానికి సీబీఐ సిద్ధంగా ఉంది. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అలాగే జనసేన పార్టీని తెలుగుదేశం పార్టీ బీ టీం అంటే ... మీ పార్టీని చర్లపల్లి జైల్ షటిల్ టీం అని పిలవాల్సి ఉంటుంది. మీరేమైనా మహాత్మ గాంధీ, సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, కన్నెగంటి హనుమంతులా దేశ సేవ చేశారా? ఆర్థిక నేరాలకు పాల్పడి 16 నెలలు జైల్లో కూర్చొని వచ్చారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. మీరు మమ్మల్ని ఎంత దెబ్బకొట్టాలని చూస్తే మేము అంత రాటుదేలుతాం. కౌలు రైతుల ఆత్మహత్యల సమస్యను బయటకు తీసుకొచ్చి మాకు నివేదిక ఇచ్చింది రైతు స్వరాజ్య వేదిక అనే స్వచ్ఛంద సంస్థ. వారు ఇచ్చే నివేదికతోపాటు జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం కింద మా నాయకులు సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించాం. మా నాయకులు డోర్ టూ డోర్ వెళ్లి సర్వే చేసి ఆత్మహత్యలు నిజమేనని నిర్ధారించుకున్నాక యాత్రను ప్రారంభించాం. ఒక పార్టీగా మేమే మా కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నప్పుడు.. ప్రభుత్వంలో ఉండి ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతులకు రూ.7 లక్షల నష్టపరిహారం ఇవ్వలేరా? కౌలు రైతు కుటుంబాలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ పోరాడుతుంది. ప్రభుత్వం దగ్గర ముక్కుపిండి రూ.7 లక్షలు నష్టపరిహారం వసూలు చేస్తుంది. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే అనంతపురాన్ని ఇండస్ట్రియల్ కారిడార్ గా తీర్చిదిద్దుతాం. పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తాం. ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వలసలకు అడ్డుకట్ట వేస్తాం. బలమైన చట్టాలు తీసుకొచ్చి మహిళకు భద్రత కల్పిస్తామ"ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కె.నాగబాబు గారు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పార్టీ నేతలు శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, శ్రీ రాందాస్ చౌదరి, శ్రీ సాకె పవన్ కుమార్, శ్రీ మంజునాథ్ గౌడ్, శ్రీ భైరవ ప్రసాద్, శ్రీ పెండ్యాల హరి, శ్రీమతి పసుపులేటి పద్మావతి, శ్రీమతి పెండ్యాల శ్రీలత, శ్రీ భవానీ రవికుమార్, శ్రీ జయరామ్ రెడ్డి, శ్రీ ఈశ్వరయ్య, శ్రీ పత్తి చంద్రశేఖర్, శ్రీమతి ఆకేపాటి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022





# మంచి... మానవత్వం లేని ప్రభుత్వం ఇది



రాజకీయం.. ఓట్ల పాకులాట.. ఎన్నికల సమయంలో ముద్దులు పెట్టడం తప్ప, రైతుల కష్టం... వారికి కలుగుతున్న నష్టం గురించి కనీసం ఆలోచించని మంచి మానవత్వం లేని ప్రభుత్వం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తోందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు విమర్శించారు.

దేశంలోనే మొదటిగా ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి చేతుల మీదుగా ప్రారంభింపజేసి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అనంతపురం జిల్లాను దేశవ్యాప్తంగా పరిచయం చేసి ఉన్నతంగా నిలిస్తే, ఆయన తనయుడు జగన్ రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా ఇంకా ఏదో చేస్తారని జనం నమ్మి ఓట్లు వేసి మోసపోయారని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన కౌలు రైతుల భరోసా యాత్రలో భాగంగా అనంతపురం జిల్లా మన్నీల గ్రామ సభలో ఆయన మాట్లాడారు. సభలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జగన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన మూడేళ్లలో అనంతపురం జిల్లాలో 170 మంది వరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరికి ఎవరికీ సాయం అందలేదు. ఇక రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వారికి కనీసం ప్రభుత్వం నుంచి సాయంగానీ, ఓదార్పుగానీ లేదు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకునే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులకి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల దగ్గరకు వెళ్లి కనీసం ఓదార్పునిచ్చే సమయం కూడా లేకపోవడం అత్యంత శోచనీయం. పంట దిగుబడులు సరిగా రాక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, ప్రభుత్వాల నుంచి మద్దతు ధర రాక, ఆత్మాభిమానం నింపుకొన్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం ప్రభుత్వం స్పందించకుండా మిన్నకుండి పోవడం అత్యంత దారుణం. కనీసం వారి కుటుంబాలకు ఇస్తామన్న ఏడు లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా ఇవ్వడం లేదు. జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర చేపడుతుంది అని తెలుసుకున్న వెంటనే అనంతపురం జిల్లా అధికారులు మృతి చెందిన కొందరు రైతుల వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలోకి డబ్బులు వేస్తున్నారు. ఈ పరిణామాన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే కేవలం కొందరు రైతు కుటుంబాలకు మాత్రమే డబ్బులు జమ చేయడం కాదు... బలవన్మరణానికి పాల్పడిన ప్రతి కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. వారికి ప్రభుత్వం నుంచి ఏడు లక్షల రూపాయలు అందాలి.



*** ప్రతి రైతు కుటుంబానికి భరోసా కల్పిస్తాం**

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శిస్తాం. ప్రతి రైతు కుటుంబానికి భరోసా ఇస్తాం. దీని కోసం జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన సొంత డబ్బును విరాళంగా ఇస్తున్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి రైతులను ఆదుకునేందుకు ఎందరో ముందుకు వస్తున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతుల కుటుంబాలను పరామర్శించడానికి వస్తున్నారు అని తెలుసుకున్న వెంటనే, ఎవరిని పరామర్శించడానికి వస్తున్నారో తెలుసుకొన్న అధికారులు వారి ఖాతాలోకి డబ్బులు జమ చేయడం కనిపించింది. సుమారు మూడు సంవత్సరాల తర్వాత మొద్దు నిద్ర వీడిన అధికారులు, అందరు రైతులకు న్యాయం చేయాలి. ఒక్క అనంతపురం జిల్లాలోనే మాకున్న సమాచారం ప్రకారం 170 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే, కేవలం మీరు నలుగురు, ఐదుగురికి డబ్బులు పంచి మమ అనిపించడం తగదు.



*** ఉన్న సబ్సిడీలనూ ఆపేశారు**

జగన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు మరింత పెరిగాయి. భూమిని నమ్ముకున్న రైతు ప్రభుత్వం నుంచి ఆశించేది ఏమన్నా ఉంది అంటే– చిన్న చిన్న సబ్సిడీలు, ఎరువులు, మంచి మద్దతు ధరతో తన పంటను కొనాలని కోరుకుంటారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత చీనీ పంటలకు వేసుకునే డ్రిప్ సిస్టం సబ్సిడీని పూర్తిగా ఆపేశారు. అసలే కరవులో ఉండే అనంతపురం జిల్లా రైతాంగానికి ఇది నిజంగా పెద్ద దెబ్బ. ఇదే గ్రామానికి చెందిన మహిళ ఈశ్వరి గారు వ్యవసాయానికి కరెంటు ఉండడం లేదని చెప్పారు. పంట చేతికి వచ్చే సమయానికి కరెంటు కోతలు తీవ్రంగా ఉండడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయరంగానికి ఆరు గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. కరెంటు కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. ఏం చేయాలో అర్థం కాని దుస్థితిలో, పంట చేతికి వచ్చే సమయంలో ఆవేదన చెందుతున్నారు.

*** ఇచ్చే డబ్బులోనూ మోసం**

మూడేళ్లుగా కనీసం కళ్లు తెరవని ప్రభుత్వం ఇప్పుడు హడావుడిగా డబ్బు పంపిణీ చేయడం బాగానే ఉన్నా, ఇచ్చే డబ్బులోనూ మోసం కనిపిస్తోంది. ఎన్నికల సమయంలో పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీ మేరకు 7 లక్షల రూపాయలు జమ చేయాల్సిన ప్రభుత్వం కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం చేస్తోంది. ఒక మనిషిగా పవన్ కళ్యాణ్ గారు లక్ష రూపాయలు రైతు కుటుంబాలకు ఇచ్చి ఆదుకుంటుంటే, ఒక వ్యవస్థగా ఉన్న ప్రభుత్వం కూడా లక్ష రూపాయలు ఇవ్వడం సరికాదు. నిజాయితీగా చిత్తశుద్ధిని నిరూపించుకొని, ప్రతి రైతు కుటుంబాన్ని పరామర్శించి ఏడు లక్షల రూపాయలు కచ్చితంగా ఇవ్వాల్సిందే. జగన్ రెడ్డి చేసిన అప్పులు డబ్బులు ఏమయ్యాయి? అవి ఎటు పోయాయి? రైతులను ఆదుకునేందుకు ఎందుకు మీకు చేయి రావడం లేదు..? ఇలాంటి మనసు, మానవత్వం లేని ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.





*** రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా యాత్ర**

కౌలు రైతుల భరోసా యాత్రను రాష్ట్రవ్యాప్తంగా చేపడతాం. అనంతపురం జిల్లాలో ప్రస్తుతం 34 మందికి చెక్కులు ఇస్తున్నాం. మరోసారి అనంతపురం జిల్లాలో మరో ప్రాంతంలో పర్యటన ఉంటుంది. ఆ సమయంలో మరిన్ని కుటుంబాలను ఆదుకుంటాం. అనంతపురం జిల్లా పర్యటన తర్వాత మరో జిల్లాలో పర్యటన ఉంటుంది. జనసేన పార్టీ మాట ఇస్తే తప్పే ప్రశ్న ఉండదు. నిజాయితీతో కూడిన నిబద్ధత రాజకీయాలు చేస్తాం" అని చెప్పారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022






## సి.బి.ఐ.కి దత్త పుత్రుడు అని పిలవాల్సి వస్తుంది

శతఘ్ని న్యూస్: అన్నం పెట్టే రైతు కన్నీరు పెట్టకూడదనే ఉద్దేశంతోనే జనసేన కౌలు రైతు భరోసా యాత్ర ప్రారంభించామని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. రైతు కష్టం తెలుసు కనుకే స్వయంగా వెళ్లి పరామర్శిస్తున్నానని అన్నారు.

వైసీపీ హయాంలో దాదాపు 3 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో కొనసాగుతున్న కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కౌలు రైతుకు అండగా ఉండాలి, వారి కుటుంబాల్లో భరోసా నింపాలనే ఈ యాత్ర ప్రారంభించాం. ఉదయం నుంచి నాలుగు కుటుంబాలను పరామర్శించి, రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించాం. రైతు కుటుంబాలను జనసేన పార్టీ తరఫున పరామర్శిస్తున్నామని తెలిసి ప్రభుత్వం హుటాహుటిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందిస్తోంది. ఏడాదిన్నర క్రితం చనిపోయిన వ్యక్తులకు కూడా ఇవాళ వారి కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నారు. ఈ పని రైతులు ఆత్మహత్యకు పాల్పడినప్పుడు చేస్తే చాలా బాగుండేది. ఇతర పార్టీలకు పొలిటికల్ మైలేజ్ రాకూడదని చేసినా... ఇప్పటికైనా కళ్లు తెరచి నష్టపరిహారం అందించారు.



### * దేశ సేవ చేసి కాదు ఆర్థిక నేరాలకు పాల్పడి జైలుకెళ్లారు

చాలా మంది వైసీపీ నాయకులతో వ్యక్తిగత పరిచయాలు ఉన్నాయి. ఎక్కడ కనిపించినా వాళ్లతో మాట్లాడతాను. నేను వాళ్ల పార్టీ పాలసీలపై మాట్లాడుతుంటే... వాళ్లు మాత్రం వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. వైసీపీ అగ్ర నాయకత్వానికీ, నన్ను తిట్టే వ్యక్తులకు ఒకటే చెబుతున్నాను... నేను ఏమీ విదేశాల్లో చదువుకోలేదు, లండన్ రాయల్ ఫ్యామిలీ కాదు. ప్రకాశం జిల్లాలో పెరిగిన వాడిని. మీరు తిట్టే భాష కంటే చాలా మంచి భాష నాకు వచ్చు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం ఇష్టం లేక మాట్లాడటం లేదంతే. అనంతపురం నుంచి ఇంకొక్కసారి చెబుతున్నాను నన్ను సి.బి.ఎన్.కు దత్తపుత్రుడు అంటే.. నేను మిమ్మల్ని సీబీఐకి దత్తపుత్రుడు అని పిలవాల్సి వస్తుంది. మమ్మల్ని తెలుగుదేశం పార్టీకి బీ టీమ్ అని మీరంటే... మేము మిమ్మల్ని చర్లపల్లి జైలు షటిల్ టీమ్ అనాల్సి ఉంటుంది. అక్కడ జైల్లో కూర్చొని షటిల్ ఆడుకున్నారు. మీరేమైనా సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్ మాదిరి దేశ సేవ చేశారా? ఆర్థిక నేరాలకు పాల్పడి 16 నెలలు జైల్లో కూర్చొని వచ్చారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. మమ్మల్ని విమర్శించే స్థాయి మీకు లేదు. మంచోచెడో ప్రజలు మిమ్మల్ని గెలిపించారు. వారి తీర్పుకు కట్టుబడి మీకు గౌరవం ఇచ్చి మాట్లాడుతున్నాం.

### * ప్రతి జిల్లాకు సంక్షేమ నిధి


జనసేన లేని సమస్యను సృష్టించదు. ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నాం. దానిపై స్పందించాలని కోరుకుంటున్నాం. కౌలు రైతు భరోసా యాత్ర వంటి కార్యక్రమం ప్రారంభించకపోతే ప్రభుత్వంలో చలనం రాదు. ఆత్మహత్యకు పాల్పడిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి రూ.7 లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సిందే. ప్రభుత్వం ఇచ్చే వరకు పోరాటం చేస్తాం. అలాగే మా వంతు సాయం మేము చేస్తాం. అనంతపురంలో ఇది మొదట విడత. అన్ని జిల్లాలు తిరుగుతాం. ప్రతి కౌలు రైతు కుటుంబానికి భరోసా కల్పిస్తాం. వాళ్ల పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏ జిల్లాకు ఆ జిల్లా లెక్కన సంక్షేమ నిధి ఏర్పాటు చేసేలా ఆలోచన చేస్తున్నాం. ఈ సంక్షేమ నిధికి నా వంతు సాయం నేను అందిస్తానని" చెప్పారు.















# శతఘ్ని న్యూస్

SRI TV


జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022


## టిటిడికి భక్తుల ప్రాణాలంటే లెక్క లేదా?: జనసేన

శతఘ్ని న్యూస్: గోవిందరాజస్వామి సత్రాల వద్ద శ్రీవారి సర్వదర్శన టోకెన్ల జారీ కేంద్రంనందు టోకెన్ల కోసం భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య తోపులాట జరిగిన కారణంగా.. ముగ్గురికి గాయాలయ్యాయి, భక్తులను నిర్లక్ష్యం చేస్తూ వీఐపీల సేవలలో తరించడం చాలా బాధాకరం. సోమవారం రాత్రి నుంచి క్యూలైన్లలో ఉన్న భక్తులకు కనీసం మంచినీరు ఆహారం అందించని టిటిడి, సొమ్మసిల్లి పడిపోయిన మహిళలు, చిన్న పిల్లలు, పలువురికి వెంటనే తగు చికిత్స అందించాలి, ఒకేచోట కాకుండా టోకెన్లు మరొక మూడు చోట్ల పెంచినట్లయితే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయి, ఇప్పటికైనా టిటిడి తగు చర్యలు చేపట్టి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని టిటిడి అధికారులను కోరుచున్నాం అని కిరణ్ రాయల్ అన్నారు.


జనసేన JANASENA

ప్రెస్‌నోట్ 12.04.2022

టిటిడికి భక్తుల ప్రాణాలంటే లెక్క లేదా?

– జనసేన..

గోవిందరాజస్వామి సత్రాల వద్ద శ్రీవారి సర్వదర్శన టోకెన్ల జారీ కేంద్రం నందు తోపులలో టోకెన్ల కోసం భారీగా తరలివచ్చిన భక్తులు ఈ తోపులాటలో ముగ్గురికి గాయాలు, భక్తులను నిర్లక్ష్యం చేస్తూ వీఐపీల సేవలలో తరించడం చాలా బాధాకరం నిన్న రాత్రి నుంచి క్యూలైన్లలో ఉన్న భక్తులకు కనీసం మంచినీరు ఆహారం అందించని టిటిడి, సొమ్మసిల్లి పడిపోయిన మహిళలు, చిన్న పిల్లలు, పలువురికి వెంటనే తగు చికిత్స అందించాలి, ఒకేచోట కాకుండా టోకెన్లు మరొక మూడు చోట్ల పెంచినట్లయితే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయి, ఇప్పటికైనా టిటిడి తగు చర్యలు చేపట్టి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని టిటిడి అధికారులను కోరుచున్నాం.

మీ...

(కి. కిరణ్‌రాయల్)
ఇన్‌చార్జ్, జనసేన పార్టీ, తిరుపతి నియోజకవర్గం.

#19-8-78/A, Sivaji Nagar,yadhav Colony,R.C.Road, Tirupati, Chittoor Dist, Andhra Pradesh - 517501
9666666966, Facebook-kiranroyal jsp, Gmail: kiranroyal4545@gmail.com





## పేద వివాహిత మహిళకు అండగా జనసేన



శతఘ్ని న్యూస్: విజయనగరం నియోజకవర్గం వై.ఎస్.ఆర్. సీ.పీ నాయకులు గుండా రాజకీయం చేస్తూ..పేద మహిళలే టార్గెట్ గా లైంగికంగా లోబర్చుకునే ప్రయత్నాలు, లేనియెడల బెదిరింపులు గురి చేస్తున్నారు. 27 వ డివిజన్ కార్పొరేటర్ అనుచరులు స్థానిక కే ఎల్ పురం లో నివసిస్తున్న పేద వివాహిత మహిళను లోబర్చుకునే ప్రయత్నం చేశారు. లొంగని ఎడల బెదిరింపులకు దిగారు, ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు హుసేన్ ఖాన్, చక్రవర్తి బాధితురాలును పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, మరియు వైసీపీ నాయకులకు అధికార మదం ఎక్కిందని పేద మధ్య తరగతి వారి పై వీరి యొక్క ప్రతాపం చూపిస్తున్నారని వాళ్ళకి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని పేద ప్రజలకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ.. ఉంటుందని తెలియజేయడం జరిగింది, మరియు బాధితురాలికి ఒక బియ్యం ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## సింగరాయకొండలో జనం కోసం జనసేన

శతఘ్ని న్యూస్: జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ జనసేన పార్టీ దృష్టికి వచ్చిన కందుకూర్ రోడ్డు ఆరవ లైను లోని డ్రైనేజీ మరియు బోరింగ్ పంపు సమస్య ఉందని.. ఆరవ లైన్ ప్రజలు తెలియజేయగా.. జనసేన నాయకులు ఆరవ లైన్ కి వెళ్లి సమస్యలు తెలుసుకుని, మంగళవారం నాడు కందుకూర్ రోడ్డు ఆరవ లైన్ లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రావు కి వివరించి వారికి వెంటనే ఆ సమస్యల పరిష్కారం చేయగలరని ఆ ప్రజల తరపున జనసేన నాయకుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనా బత్తిన రాజేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు కాసుల శ్రీకాంత్, వీరమహిళలు పోలిశెట్టి మాధురి, ఐనా బత్తిన రాధిక, పి ప్రమీల, రత్నకుమారి, మండల నాయకులు కాసుల శ్రీనివాస్, అనుముల శెట్టి కిరణ్ బాబు, గుంటుపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి విజయ్ కుమార్, నా మా వెంకటేష్,కే.ఎస్. ఆర్, షేక్ సుల్తాన్ బాషా, నామ మహేష్, చలంచర్ల కరుణ్ కుమార్, పాలకుర్తి శ్రీనాథ్, పూసల కొండయ్య, మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న డా.వంపురు గంగులయ్య



శతఘ్ని న్యూస్: పలు కార్యక్రమాలలో పాల్గొన్న డా.వంపురు గంగులయ్య జి.మాడుగుల మండలం, బోయితేలి పంచాయితీ, సూరిమెట్ట గ్రామంలో పెద్దలతో జనసేన అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా.. వంపురు గంగులయ్య పలు కీలక ఆదివాసీ హక్కులు, దుర్వినియోగమౌతున్న చట్టాలు, ఆదివాసీ ఉనికి, జీవో నెం3 మూలంగా.. దగా పడుతున్న నిరుద్యోగ యువత జీవనాధారం లేక ఎలా అసాంఘిక పనులు చెయ్యవలసి వస్తుందో వివరిస్తూ.. రానున్న సమీప భవిష్యత్ లో జనసేన ప్రభుత్వం స్థాపిస్తుందని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం పాత మిత్రుడు కుసంగి కనకయ్య కుమారుడి వివాహానికి హాజరై వధూ,వరులను ఆశీర్వదించి మార్గ మధ్యలో వాకా పల్లి గ్రామ మహిళలతో ముచ్చటిస్తూ.. ఇటుకల పండగ సందర్భంగా మీరు సంతోషంగా ఉండాలని ఏజెన్సీ ఆచారమైన తాచేరు కార్యానికి తమవంతుగా కొంత నగదు అందించారు. జనసేన పార్టీని బలోపేతం చేసే క్రమంలో మీ లాంటి వీరమహిళల భాగస్వామ్యం అవసరం ఎంతైనా ఉందంటూ మహిళనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మంద అధ్యక్షులు మసాడి భీమన్న, రమేష్, గౌరవ ఉపాధ్యక్షులు టీ.వీ రమణ గారు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సాలేబు అశోక్, సంతోష్ మజ్జి., జనసైనికులు గ్రామస్తులు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదానికి గురైన నర్తు. కోదండరావు కుటుంబానికి జనసేన అండ!

శతఘ్ని న్యూస్: గత కొన్ని రోజుల క్రితం గుజరాత్ లో రోడ్డు ప్రమాదానికి గురైన సోంపేట మండలం, రాజాం గ్రామానికి చెందిన వలస కూలీ నర్తు. కోదండ రావు కుటుంబానికి జనసేన 100 సోల్జర్స్ సంస్థ అధ్వర్యంలో ఇచ్చాపురం జనసేన సమన్వయ కర్త శ్రీ దాసరి రాజు చేతుల మీదగా 7500రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల కు అతీతంగా సేవా సంస్థలు ముందుకు వచ్చి నర్తు. కోదండ రావు కుటుంబాన్ని ఆదుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డొక్కారి ఈశ్వర్ రావు, దుంగు భాస్కర్ రావు, భాస్కర్, దివాకర్, చంద్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022





## ఏపీలో నూతన మంత్రివర్గం దేనికోసం? : డా.వంపూరు గంగులయ్య



శతఘ్ని న్యూస్: పాడేరు, ఆంధ్రప్రదేశ్ కేబినేట్‌లో నూతన మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినవారు మాట్లాడిన మాటలు వింటుంటే.. దేనికోసం ఈ మంత్రివర్గం ఏర్పాటు చేశారని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ప్రశ్నించారు. ఎవరైనా మంత్రిగా బాధ్యతలు స్వీకరించేటప్పుడు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని చెప్తారు. కానీ నిన్న జరిగిన ప్రమాణస్వీకారంలో ఏ ఒక్క మంత్రి ఆ మాట అనకపోవడం శోచనీయమని తెలిపారు. 2024 లో వైకాపాను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేస్తామని చెప్పడాన్ని రాష్ట్రప్రజలంతా హేళన చేస్తున్నారని.. ఆయన విమర్శించారు. రాజ్యాంగబద్ధ సభగా భావించే ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఈ మాదిరిగా వ్యవహరించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని ఆయన పేర్కొన్నారు. అంటే మంత్రులంతా ఇలాంటి మాటలు చెప్పడానికే తప్ప శాసనాలు చేసే అధికారం ఇవ్వబోరని ఈ సభ ద్వారానే సంకేతమిచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మంత్రులంతా కీలు బొమ్మలుగా ఉండటం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని చెప్పారు. దానికి గత రెండున్నరేళ్ళుగా జరిగిన పాలనే సాక్ష్యమని అన్నారు. మంత్రులకే అపాయింట్‌మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వీరికి.. స్వీయ నిర్ణయాధికారాలు తీసుకొనే వీలు కల్పిస్తారా అనుకోవాలని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అంటే ముఖ్యమంత్రికి చులకన?

పాలనా వికేంద్రీకరణ పేరుతో అస్తవ్యస్తంగా జిల్లాలు ఏర్పడిన విషయం గుర్తు చేస్తూనే నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా అంటే అంత చులకన ఏంటని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని, వారిలో ఎవరూ మంత్రి పదవికి అర్హులు కారా ? అని నిలదీశారు. అలాంటి అసమర్థులకు వైఎస్సార్‌సీపీ తరపున టికెట్‌లు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. అల్లూరిసీతారామరాజు జిల్లా ప్రజలు ఏదైనా సమస్యపై మంత్రులను కలవాలనుకుంటే పక్క జిల్లాలకే వెళ్ళాల్సిన దౌర్భాగ్యం కల్పించిన జగన్ రెడ్డికి తమ జిల్లా విషయంలో పాలనా వికేంద్రీకరణ ఎక్కడుందో చెప్పమని కోరారు.

ఉప ముఖ్యమంత్రి గిరిజనుల తరపున పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగానూ, పంచాయతీల శాఖామంత్రిగానూ బాధ్యతలు చేపట్టిన బూడి ముత్యాలనాయుడు గిరిజనుల పక్షాన నిలబడాలని కోరారు. ఆయన నియోజకవర్గంలో ఉన్న 14 గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చేలా కృషి చేయాలన్నారు. మీ నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు నేటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నాయని తమ సహకారంతో ఆ గ్రామాలను పాడేరు జిల్లాలో కలపాలని ఈ సందర్భంగా డా.వంపూరు గంగులయ్య కోరారు.

## చిరుపవన్_సేవాసమితి వాటర్ ట్యాంకర్ ద్వారా మంచి నీటి పంపిణీ

శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ #చిరుపవన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన వాటర్ ట్యాంకర్ ద్వారా మంగళవారం సఖినేటిపల్లి గ్రామంలో త్రాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న వారికి జనసైనికుల ద్వారా త్రాగునీరు అందించడం జరిగింది.



## పవన్ కళ్యాణ్ ఆటోబయోగ్రఫీ వ్రాస్తున్నషేక్ భాషా



శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలానికి చెందిన షేక్ భాషా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వీరాభిమాని. ముందునుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీపరంగా చేసే కార్యక్రమాలను ప్రోత్సహించే ఒక ముఖ్యమైన కార్యకర్తగా మరియు అనుచరుడిగా ఉన్న షేక్ భాషా.. పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానం, స్ఫూర్తి తో పవన్ కళ్యాణ్ గారి జీవిత చరిత్రను పుస్తక రూపంలో రచించడం జరిగింది.

అందరిలా కాకుండా జనసేనానికి ఉండే సేవా దృక్పథం, అన్యాయంపై ప్రశ్నించేతత్వం, ఎదుటివారు కష్టంలో ఉన్నారంటే చలించిపోయే మనసు, సాయం కావాలి అంటూ.. ఎవరు వచ్చినా లేదనకుండా సాయం చేసే తెగువ.. వీటన్నిటికీ మించి.. కోట్లు సంపాదించగల తన విలువైన సమయాన్ని ప్రజల కోసం కేటాయించే అధినాయకుడి స్ఫూర్తిని అందరిలోనూ నింపాలని, ఆయన ఆదర్శాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ప్రయత్నంలో భాగంగా.. షేక్ భాషా పవన్ కళ్యాణ్ గారి జీవిత చరిత్రను పుస్తక రూపంలో వ్రాయడం జరిగింది.

## శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణ రథోత్సవం-జనసేన ఆధ్వర్యంలో చలి వేంద్రం

శతఘ్ని న్యూస్: అమలాపురం పట్టణం మహిపాల వీధిలో శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం–రథోత్సవం జరిగింది. ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులు దాహార్తిని తీర్చడానికి స్థానిక 7వ వార్డులోని వినాయకుని గుడి వద్ద జనసేన నాయకులు చిక్కం బాలాజీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జనసేన పార్టీ క్రియాశీలక నాయకులు అర్.డి.యస్. ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భక్తులకు, పాదచారులకు చల్లటి రస్నా డ్రింక్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కౌన్సిలర్ పడాల శ్రీదేవి నానాజీ, రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి బట్టు పండు, రాష్ట్ర డాక్టర్స్ సెల్ కార్యదర్శి కొప్పుల నాగ మానస, నల్లా నాయుడు, 9వ వార్డు నాయకులు నల్లా చిన్ని, మోటూరి వెంకటేశ్వర రావు, వాకపల్లి వేంకటేశ్వరరావు, తిక్కా సరస్వతి, చిక్కం గణేష్, పోలిశెట్టి కన్నా, జంగా లోవరాజు, పోలిశెట్టి మహేష్, మద్దింశెట్టి దుర్గ, డి.యస్.యన్. కుమార్, సత్తి శివ, గెట్టం వీరు, గమిని సాయి, గోకరకొండ నాగు, నాగులపల్లి భీమేష్, నామన చిన్నా, గుబ్బల శేఖర్ మరియు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.





జనసేనాని స్ఫూర్తితో శతఘ్ని న్యూస్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రతి కుటుంబానికి ఒక లక్ష ఆర్థికసాయమందించనున్నారు. దానికి 5 కోట్ల విరాళం కూడా ప్రకటించడం జరిగింది. ఈ మహాయజ్ఞం లో మేము సైతం పాలుపంచుకునేలా శతఘ్ని న్యూస్ ప్రకటనల పై వచ్చే ఒక నెల ఆదాయం మొత్తం జనసేన పార్టీకి విరాళంగా ఇవ్వడం జరుగుతుంది ప్రకటనల కొరకు సంప్రదించండి శతఘ్ని న్యూస్: 9440176789




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




బుధవారం, 13 ఏప్రిల్ 2022

## షేక్ రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తోట సుబ్బారావు




శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ను గిద్దలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు కంభం మండలం, చిన్న కంభం వాసి తోట సుబ్బారావు హైదరాబాద్ జనసేన పార్టీ ఆఫీస్ లో పుష్పగుచ్చం తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, తదనంతరం గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల సమస్యలను తోట సుబ్బారావు ద్వారా షేక్ రియాజ్ తెలుసుకోవడం జరిగింది. ఆయన ఆరు మండలాల గురించి వివరిస్తూ ఇప్పుడు ప్రధానమైన సమస్య గిద్దలూరు కు నీటి సమస్య అని.. తాగునీరు లేక గిద్దలూరు వాసులు అవస్థలు పడుతున్నారని.. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అసమర్థతను ఎండగట్టారు. ఇకముందు ఆరు మండలాల సమస్యలను మేము పరిష్కరించడానికి జనసైనికులతో సిద్ధంగా ఉన్నామని రియాజ్ గారికి వివరించారు. అంతేకాకుండా జనసేన కు కంచుకోట అయినటువంటి గిద్దలూరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని వివరిస్తూ.. మేము వారికి ఎల్లవేళలా సహాయంగా.. ఉంటూ మన పార్టీ సిద్ధాంతాల ప్రకారం ప్రజలందరికీ అండగా నిలుస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి గా చూడాలన్నదే మా ధ్యేయమని రియాజ్ గారికి వివరించడం జరిగింది.

## జనసైనికుని ఆత్మహత్యకేసు విషయంపై సమావేశం

శతఘ్ని న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం, కొత్తపల్లి బుచ్చయ్యపేట గ్రామంలో వైసీపీ సర్పంచ్ దాడి చేయడంతో.. మనస్తాపానికి గురై సోమవారం ఆత్మహత్య చేసుకున్న జనసైనికుడు సుదర్శన్ శ్రీనివాస్ శర్మ కేసు విషయంలో.. ఏవిధంగా ముందుకు వెళ్ళాలి అనేవిషయమై.. చర్చించేందుకు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గం ఇంఛార్జ్ పరుచూరి భాస్కరరావు.. విశాఖ జిల్లా లీగల్ సెల్ సభ్యులు యర్రా రేవతి మరియు గేదెల రామచంద్రరావు తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కశింకోట మండలం మరియు అనకాపల్లి పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పొదలాడ గ్రామ రైతులు

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం పొదలాడ గ్రామం రైతులందరూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేశారు. కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున విరాళం ప్రకటించిన రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పంచదార చినబాబు, మేడిచర్ల రామకృష్ణ, సూరిశెట్టి లక్ష్మణరావు, శ్రీరామ్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## ఐక్యరాజ్య సమితి నుండి డాక్టరేట్ ను అందుకొన్న సాయి శరత్

శతఘ్ని న్యూస్: ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చడానికి మరియు వారి చర్యలను సరైన దిశలో నడిపించడానికి, అనుచరులను ప్రభావితం చేసే నాయకత్వ లక్షణాలలో సాధించిన నైపుణ్యతకి గాను ట్రాన్స్ఫర్మేషనల్ లీడర్ షిప్ లో జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి వడ్లపట్ల సాయి శరత్ ఐక్య రాజ్య సమితి చెందిన ఆర్థిక మరియు సామజిక విభాగం నుండి ఎంపికకాబడి ప్రపంచ మనవ హక్కుల కమీషన్ ద్వారా గౌరవ డాక్టరేట్ ను, న్యూఢిల్లీ లోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో అందుకున్నారు. ఈ విషయం పై సాయి శరత్ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.




## అంకిరెడ్డి పల్లె జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం


శతఘ్ని న్యూస్: నంద్యాల జిల్లా, బనగానపల్లె నియోజకవర్గం, కొలిమిగుండ్ల మండలం, అంకిరెడ్డి పల్లె గ్రామం, బందర్లపల్లె క్రాస్ లో నాగేంద్ర మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా కర్నూలు జిల్లా జనసేన నాయకులు అర్షద్ ఎస్.ఎం.డి, నగేష్ అరిగెల, అలాగే నియోజకవర్గ నాయకులు నీలి ప్రభాకర్, నాగప్రసాద్, వేణు, మండల జనసైనికులు చంద్రమౌళి, మహమ్మద్, జ్ఞానప్రసాద్, విష్ణు, అశోక్, జగన్ వీరయ్య, శ్రీనివాసులు, మోహన్, నరసింహ మరియు జనసేనకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.






SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022




## కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, బతినయ్య యానాది కాలనీకి చెందిన బాబు, గోవిందమ్మల 2 సంవత్సరాల కుమారుడు సోమవారం రోజున తినుబండారంగా భావించి గుళికల మందును తిని మృతి చెందడం బాధాకరం. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం నింపి, ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు చందు చౌదరి, సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసన

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, రాష్ట్ర ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సోమవారం శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ సర్వేశ్వరరావు, ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులు శ్రీమతి కాంతి శ్రీ అధ్యక్షతన కాగడాలతో, ఫోన్ లైట్స్ తో పాత బస్టాండ్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు చేపట్టాల్సిన ర్యాలీని మార్గమధ్యంలోనే పోలీసు వారు దౌర్జన్యంగా ఆపి అరెస్టు చేయడం జరిగింది. కాంతి శ్రీ మాట్లాడుతూ ప్రజా పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరని ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం దిగి వచ్చే వరకు కొనసాగిస్తామని సంకల్ప యాత్ర సమయంలో ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఇస్తానని మాటిచ్చాను పెద్దమనిషి ప్రస్తుతం ఒక్క యూనిట్ కూడా ఫ్రీగా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాడని ఒకపక్క పెరిగిన విద్యుత్ చార్జీలతో మరోపక్క కరెంట్ కోతలతో యావత్ రాష్ట్ర ప్రజానీకం అంధకారంలో బతికే స్థితికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని పెంచిన విద్యుత్ చార్జీలు సవరించి వరకు జనసేన తరపు నుంచి పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ నిరసన ర్యాలీలో అరెస్ట్ అయిన వారి వివరాలు పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ గేదెల చైతన్య, ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ రామ్మోహన్, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ జాయింట్ కోఆర్డినేటర్ డా విశ్వక్షేణ్, శ్రీకాకుళం టౌన్ నాయకులు ఉదయ్, శ్రీకాకుళం రూరల్ జడ్పిటిసి అభ్యర్థి కూర్మారావు, పాత కుంకం సిగ్మాన్డ్ ఎంపిటిసి అభ్యర్థి దుర్గారావు, శ్రీకాకుళం జిల్లా భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ లీడర్ కాకర్ల బాబాజీ, గొర్ల సూర్య. ఈ కార్యక్రమంలో టెక్కలి నాయకులు కురాకుల యాదవ్, రాజాం నాయకులు ఎన్ని రాజు, ప్రవీణ్, అవినేష్, కామేష్ అలాగే కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



## నూజివీడు రూరల్ మండలం కమిటీల ఏర్పాటు


శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు బంద్రెడ్డి రామకృష్ణ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా నూజివీడు నియోజకవర్గంలోనీ ముసునూరు మండల, చట్రాయి మండలం, అగిరిపల్లి మండలం, నూజివీడు రూరల్ మండలం కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల కమిటీ లిస్టు ని జనసేన పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి మరిదు శివ రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి రెడ్డి మణి మరియు నాలుగు మండలాల అధ్యక్షులు నూజివీడు రూరల్ మండల అధ్యక్షులు రాము, ఆగిరిపల్లి మండల అధ్యక్షులు పవన్, చట్రాయి మండల కృష్ణ, ముసునూరు మండల అధ్యక్షులు కిరణ్ నూజివీడు నియోజకవర్గ నాయకులు బండారు రాజు, పాశం నాగబాబు, బెజవాడ రాజేష్, రామిశెట్టి తేజేశ్వని అందజేయడం జరిగింది. అనంతరం నూజివీడు నియోజకవర్గ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనంకోసం జనసేన కార్యక్రమంలో సమస్య పరిష్కారం


శతఘ్ని న్యూస్: సింగరాయకొండ మండలం, సింగరాయకొండలోని బుజ్జుల యలమందా రెడ్డి కాలనీ లో ఒక తల్లి తన ఆవేదన వ్యక్తం చేసింది. ఏమిటంటే ఆ తల్లికి ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడుకి ఆరు సంవత్సరాలు, చిన్న కుమారుడికి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ, ఆ తల్లి పిల్లలకి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేనందువలన ఆ పిల్లలనీ ఏ స్కూల్లో చేర్చుకోలేదు, కాలనీలో అందరి పిల్లలు స్కూల్ కి వెళ్తుంటే ఈ పిల్లలు స్కూలుకు వెళ్ళటానికి అవకాశం లేనందున అ తల్లి ప్రతిరోజు బాధపడుతూనే ఉంది. ఈ తల్లి కొడుకులు ఇద్దరు ఒంగోలు నగరంలోని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించినప్పటికీ, పిల్లలకి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం ఆరు సంవత్సరాల నుంచి తిరిగి తిరిగి విసుగెత్తి పోయింది. ఈ సమస్యపై జనసేన నాయకులు చాలా బలంగా దృష్టి పెట్టి ఇద్దరు పిల్లలకి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తెచ్చి ఆ తల్లికి సింగరాయకొండ మండల జనసేన నాయకులు అందజేయడం జరిగింది. ఈ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ లు అందుకున్న తల్లి జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనా బత్తిన రాజేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు కాసుల శ్రీకాంత్, జనసేన నాయకులు దేవినేని బాలాజీ, దండే ఆంజనేయులు, కాసుల శ్రీనివాస్, పసుపులేటి శ్రీకాంత్, అనుమల శెట్టి కిరణ్ బాబు, కె.ఎస్.ఆర్, గుంటుపల్లి శ్రీనివాస్, నామ వెంకటేష్, షేక్ సుల్తాన్ భాష, చలంచర్ల కరుణ్ కుమార్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.





SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 13 ఏప్రిల్ 2022




## ఆకివీడు మండలంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర పిఏసి సభ్యులు కనకరాజు సూరి, ఆకివీడు మండల ప్రెసిడెంట్ కొటికలపూడి తాతాజీ ల సమక్షంలో ఆకివీడు మండలం చేరుకుమిల్లి పంచాయతీ కమతవానిగూడెంకు చెందిన వైసీపీ కార్యకర్తలు కమతం అశోక్, కమతం భాస్కర్, చుక్కా కిరణ్, చాబత్తిన వినయ్, కమతం అరుణ్, కమతం అనిల్,కమతం అనిల్ కుమార్, జాన్ బాబు తదితర వైసీపీ కార్యకర్తలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రభావితం అయ్యి ఆకివీడు మండల అధ్యక్షుడు కోటికలపూడి తాతాజి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమల్ల చంద్రశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి గవర లక్ష్మి మరియు ఆకివీడు మండల జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టపర్తి విమానాశ్రయంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

శతఘ్ని న్యూస్: కౌలు రైతు భరోసా యాత్ర కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి. వరుణ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు శ్రీ పసుపులేటి హరిప్రసాద్, చేనేత వికాస విభాగం ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్ తదితరులు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం నుంచి కొత్తచెరువులో ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించడానికి బయల్దేరారు.




## జనసేనాని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మామిడికుదురు జనసేన

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలోని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇంతటి మంచి కార్యక్రమం చేస్తోన్నఅధ్యక్షుడు పవన్ కల్యాణ్ గారి చిత్రపటానికి మామిడికుదురు సెంటర్లో పాలాభిషేకంజరిగింది. జనసేన నాయకులు మండల అధ్యక్షుడు జాలెం శ్రీనివాస రాజా (జే.ఎస్.ఆర్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అడబాల తాతకాపు ఉపాధ్యక్షుడు దొడ్డ జై రామ్ ఎంపీటీసీలు కొమ్ములు జంగమయ్య, వాసంశెట్టి రమణ, చెరుకూరి పార్వతి, సత్తిబాబు, కంకిపాటి నరసింహారావు, మత్తంశెట్టి బుజ్జి, తోరం యువరాజు, బొంతు చంద్రశేఖర్గారు, తెలగారెడ్డి యేసు, బల్ల సతీష్, వీధి సత్తిబాబు, కొమ్ముల భద్రం, కొమ్ముల రాము, కొమ్ముల శివసాయి, నిమ్మకాయల నాయుడు, తుల ఉమ, పినిశెట్టి శేఖర్, కాట్రేనిపాడు నాగేంద్ర, కంకిపాటి కోటేష్, రమణం సాయి, అడబాల చిన్ని, నంబూరి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన రైతు భరోసా యాత్రలో జిల్లా కమిటీ, తాడిపత్రి జనసైనికుల సందడి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ చేపట్టిన మొదటి విడత కౌలు రైతుల ఆత్మహత్యలకు ఆసరాగా రైతు భరోసా యాత్రలో భాగంగా మొట్టమొదట అనంతపురం జిల్లాలో జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ కార్యక్రమంలో మన్నిల గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో చీమలవాగు పల్లె గ్రామానికి చెందిన ఒక కౌలు రైతుకు పవన్ కళ్యాణ్ ఒక లక్ష రూపాయల చెక్కును అందిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజక వర్గ ఇంఛార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కోడి సునీల్, ఎర్ర గంగొల్ల శ్రీనివాసులు, జనసేన నాయకులు ఆయుబ్, కిరణ్, రసూల్, హరి, ఉదయ్, చిన్ని, శ్రీ కుందుర్తి నరసింహాచారి, కార్యక్రమాల కమిటీ సభ్యులు మాదినేని గోపాకృష్ణ, అక్తాఫ్ మరియు జనసైనుకులు ఇమామ్, శివకుమార్ రెడ్డి, పవన్ కళ్యాణ్, హామిడ్, మదన్మోహన్, జయకృష్ణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



